జనవరిలో రైతు భరోసా సాయం : తుమ్మల

ఖమ్మం, డిసెంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్ర రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు రూపొందించాల్సిన విధి విధానాలపై క్యాబినేట్ సబ్ కమిటీ మరోసారి సమావేశం కానున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో సోమవారం రాత్రి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన రైతులకు జనవరిలో రైతు భరోసా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వాటి విధివిధానాలు త్వరలో ఖరారు కానున్నాయని ఆయన వివరించారు. పంట వేసిన రైతులకు మాత్రమే రైతు భరోసా అందించాలన్న వాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఖమ్మంలో నూతనంగా చేపట్టనున్న వైద్య కళాశాల భవన నిర్మాణానికి జనవరి మొదటి వారంలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ రూపొందిచాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

రాష్ట్ర స్థాయి సీఎంకప్‌కు వేంసూరు విద్యార్థులు

వేంసూరు, డిసెంబర్ 30: మండలంలోని వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతతి చదువుతున్న షేక్ షరీఫ్ జిల్లాస్థాయి లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా షరీఫ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, పీడీ రమాకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు. కుంచపర్తి గ్రామం నుంచి వీ.వేణు షాట్‌పుట్‌లో జిల్లా ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికు ఎంపికయ్యాడు. వీరిద్దరూ ఈ నెల 31న రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మేయర్ నీరజ

ఖమ్మం, డిసెంబర్ 30 : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అధికారులను ఆదేశించారు. సోమవారం ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నిర్వహించిన ప్రజావాణిలో మేయర్ నీరజ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వినతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల సర్వే చేసేటప్పుడు దరఖాస్తుదారులు (లబ్ధిదారులు) తమ ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. సహాయ కమిషనర్ మహమ్మద్ షఫీ ఉల్లా, మేనేజర్ విజయానంద్, ఈఈ కృష్ణలాల్, కిరణ్‌కుమార్, భాస్కర్, శ్రీనివాస్, శివలింగం, జ్యోతి పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

మధిర, డిసెంబర్ 30: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం సీపీఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి భవనంనందు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం లెక్కకు మించి హామీలను ఇచ్చి హామీలు అమలులో కోతలు విధిస్తుందన్నారు. సమావేశంలో బండి పద్మ, శీలం నరసింహారావు, దివ్వెల వీరయ్య, మందా సైదులు, పట్టు పురుషోత్తం, పయ్యావుల ప్రభావతి, కిలారు సురేష్, రాచబండి రాము, పడకంటి మురళీ, మద్దాల ప్రభాకర్ పాల్గొన్నారు.

డీఈవో ఆఫీసుకు చేరిన సర్టిఫికెట్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 30 : జిల్లాలోని వరద ప్రాంతాల్లో పదో తరగతి సర్టిఫికెట్లు కోల్పోయి డీఈవో కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకున్న వారి డూప్లికేట్ పదో తరగతి సర్టిఫికెట్లు డీఈవో కార్యాలయానికి చేరుకున్నట్లు డీఈఓ సోమశేఖర శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అభ్యర్థులు ఒరిజినల్ ఆధార్ కార్డు, జిరాక్స్ కాపీతో స్వయంగా డీఈవో కార్యాలయంలో సర్టిఫికెట్ తీసుకోవాలని సూచించారు.

బల్లేపల్లి ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

రఘునాథపాలెం, డిసెంబర్ 30: ఖమ్మం బల్లేపల్లి అడ్డా ఆటో యూనియన్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా బాలకృష్ణ ఎన్నికయ్యారు. జిల్లా నేతలు నరాల నరేశ్, మోహన్ నాయుడు, సీహెచ్ లక్ష్మీనారాయణ, జానీమియా, పాపయ్య, ముల్లర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం, డిసెంబర్ 30: మండల పరిధిలోని అయ్యవారిగూడెం సొసైటీ పరిధిలో మామునూరు గ్రామానికి చెందిన సంఘ సభ్యుడు షేక్ చిన్నమహబూబ్‌సుభాని ఇటీవల మృతిచెందాడు. అతడికి మంజూరైన బీమా నగదు రూ.50 వేలను ఎర్రుపాలెం డీసీసీబీ బ్యాంకునందు మృతుడి భార్య అయేషాకు సోమవారం డీసీసీబీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు అందజేశారు. డీసీసీబీ మేనేజర్ దివ్య, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, జానీ, క్యాషియర్ మౌనిక, సొసైటీ సిబ్బంది మురళీ, రమణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 30: ధాన్యంతో జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం లభిస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదియోగి పరమేశ్వర యోగా అకాడమీ అధ్యక్షుడు, యోగా థెరపిస్ట్ చింతకింద రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు ధ్యానం, యోగ ఆవశ్యకతను వివరించారు. రామకృష్ణ మాట్లాడుతూ.. ధ్యానంతో ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞానం, ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎరువుల కొరత లేకుండా అమ్మకాలు జరపాలి

ఎర్రుపాలెం : మిర్చి పంటను పరిశీలిస్తున్న మధిర ఏడీఏ విజయచంద్ర

బోనకల్లు, డిసెంబర్ 30: రైతులకు ఎరువుల కొరత లేకుండా అమ్మకాలు నిర్వహించాలని మధిర ఏడీఏ స్వర్ణ విజయ్‌చందర్ అన్నారు. సోమవారం మండలంలోని ముష్టికుంట్ల సహకార సంఘంలో ఎరువుల నిల్వలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సహకార సంఘాలకు సరఫరా అయిన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని, వారి అవసరాల మేరకు విక్రయించాలన్నారు. ముందస్తుగా తీసుకెళ్లి స్టాక్ పెట్టుకోవడం వల్ల అవసరం ఉన్న రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి పంటలను పరిశీలించిన మధిర ఏడీఏ

ఎర్రుపాలెం, డిసెంబర్ 30: మండలంలోని గట్లగౌరవరం గ్రామంలో మిర్చి పంటను మధిర సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎస్.విజయచంద్ర సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం మిర్చిలో రసం పీల్చు పురుగులు, పొగాకు, లద్దెపురుగులు గమనించడం జరిగిందన్నారు. వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3-0.4 ఎం.ఎల్ లీటర్, ఏపీపెట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయడం వల్ల రసం పీల్చు పురుగులను నివారించవచ్చన్నారు. రైతులు ఎప్పటికప్పుడు గమనించుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్

మధిర, డిసెంబర్ 30: మధిర పట్టణంలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రాష్ట్ర సోషల్ ఫోరం నిర్వహించిన మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో మధిర పట్టణానికి చెందిన భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు శీలం రాజశేఖర్‌రెడ్డి ప్రథమ బహుమతి, చాలువాది శైలేష్ తృతీయ బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులకు మధిర మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, రిటైర్డు ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, జిల్లా రంగ స్థల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి, భవానీ, నాగరాజు, పాషా, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి, డిసెంబర్ 30: తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా వారు నిర్వహించిన మండలస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్టుకు పెనుబల్లి మండలం నుంచి పదో తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్టులో స్థానిక లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు మండల ప్రథమ బహుమతి, మూడో బహుమతి సాధించారు. మండల ఫస్ట్ బొర్రా క్రాంతిచరిత, మూడో బహుమతి గుంజా భానుప్రకాశ్ సాధించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈవో సత్యనారాయణ అభినందించారు. నిర్వాహకులు వాసం వెంకటేశ్వరరావు, సోమ్లానాయక్, వనమా నాగేశ్వరరావు, హనుమంతరావు, వీ.వీ.రామారావు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, డిసెంబర్ 30: ఖమ్మం జిల్లా సాంఘీకశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో వేంసూరు మండలస్థాయిలో జరిగిన సాంఘీకశాస్త్ర టాలెంట్ టెస్టును సోమవారం వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో జే.మిత్ర(వేంసూరు) ప్రథమ బహుమతి, ఎ. యశ్వంత్(కందుకూరు) ద్వితీయ, సీ.హెచ్. భాష్యశ్రీ (వేంసూరు) తృతీయ బహుమతి సాధించారు.

వైరాటౌన్, డిసెంబర్ 30: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థుల కన్నా మెరుగైన స్థానంలో ఉన్నారని మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో జరిగిన సాంఘిక శాస్త్ర టాలెంట్‌లో బహుమతులు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సోషల్ ఫోరం కన్వీనర్ కృష్ణ, శిరీష, వి.వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గాయత్రి, భాగ్యలక్ష్మి, దొడ్డా వరప్రసాద్‌రావు, వెంకటరత్నం పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

ఖమ్మం రూరల్ : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం రూరల్/తిరుమలాయపాలెం, డిసెంబర్ 30: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్ వేదికంగా అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ-ఎంఎల్ (మాస్‌లైన్) నాయకులు డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటయపాలెంలో, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం బస్టాండ్ సెంటర్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. వారు మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను అవమానించడమంటే రాజ్యాంగాన్నే తక్కువ చేసినట్లు అవుతుందని అన్నారు. బందెల వెంకయ్య (పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి), మలీదు నాగేశ్వరరావు, మారుతి మల్లయ్య, కుర్రా వెంకన్న, రెంటాల యాదగిరి, శీలం లెనిన్, రెంటాల రామదాసు, వెంక న్న, సత్యం, స్వామి, వీరబాబు, తిమ్మిడి హనుమంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఉన్నం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లినికల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 30 : జిల్లాలో ఇంటర్మీడియట్ ఎంఎల్‌టీ ఓకేషనల్ కోర్సుల్లో మార్చి 2020 సంవత్సరం నుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులు క్లినికల్ అప్రెంటిస్‌షిప్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఐఈవో రవి బాబు తెలిపారు. ఏరియా ఆసుపత్రి మధిర, సత్తుపల్లి, తిరుమలాయపాలెంలో శిక్షణ ఇవ్వనున్నట్లు రూ.వెయ్యి ఆసుపత్రి పేరుమీద డీడీ చెల్లించాలన్నారు. దరఖాస్తులను జనవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చావ రవి, నాగమల్లేశ్వరరావు, రంజాన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్..

పీఆర్‌టీయూ అర్బన్, నగరశాఖల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎంఈవో శైలజా లక్ష్మి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కట్టా శేఖర్ రావు, జీ శ్రీనివాసరావు, రవికిరణ్, పుసులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్లేస్‌మెంట్స్‌లో ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక..

ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్లోబల్ సర్వీసెస్‌కు చెందిన కంపెనీ నిర్వహించిన ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సీఎస్ఈ, ఈసీఈ చెందిన 14మంది ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

గీతాంజలి విద్యార్థులకు కలెక్టర్ అభినందన

నగరంలోని గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని, విద్యార్థులను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అభినందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు డైరెక్టర్ టీ అరుణ్ తెలిపారు. వరద వల్ల నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు విరాళంగా కలెక్టర్ అందించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారని కరస్పాండెంట్ టీవీ అప్పారావు, టీ పద్మ తెలిపారు.

లక్ష్మీకాంతమ్మకు పుడమిరత్న పురస్కారం

ఖమ్మం నగరంలోని పత్తిపాటి లక్ష్మీకాంతమ్మకు జాతీయ విశిష్ట సేవా పురస్కారాన్ని అందజేశారు. సామాజికసేవలో, కళారంగంలో అందిస్తున్న సేవలకు గానూ అవార్డును అందజేసినట్లు ఫౌండర్ బాల్‌రెడ్డి, మానవ హక్కుల పరిరక్షణ చైర్మన్ హైమావతి తెలిపారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.

మండలంలో కమల్‌రాజు పర్యటన

పరామర్శిస్తున్న లింగాల కమల్‌రాజు

మధిర రూరల్, డిసెంబర్ 30: మధిర మండలంలో సోమవారం జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు విస్తృతంగా పర్యటించారు. మండలంలోని చిలుకూరు గ్రామంలో నిడమానూరు శ్రీనివాసరావు అస్వస్థతతో బాధపడుతుండడంతో పరామర్శించారు. అనంతరం సిరిపురం గ్రామంలో నిజామాబాద్ అసిస్టెంట్ కలెక్టర్ సాధినేని కిరణ్ తల్లి ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చావా వేణు, కోన నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలి

సర్వేను పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

ముదిగొండ, డిసెంబర్ 30: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని డీపీవో ఆశాలత అన్నారు. మండల పరిధిలోని బాణాపురం, వల్లభి గ్రామాలను ఆమె సోమవారం ఆకస్మికంగా పర్యటించి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోపాలు లేకుండా సర్వే చేయాలని, లిస్టులో వచ్చిన ప్రతి పేరును వారి ఇంటికి వెళ్లి వివరాలు పొందుపర్చాలన్నారు. సర్వే ప్రక్రియను ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వాల్మీకి కిశోర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న మధురవాణి

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 30: కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లిలోని జలగం నగర్‌కాలనీలో, పీ.వీ.నరసింహారావు కాలనీలో సోమవారం ఉచిత వృత్తి శిక్షణ తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు జీ.మధురవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సింగరేణి సేవా సమితి ద్వారా ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు నిరుద్యోగ మహిళలు, గృహిణులు హాజరై ఆర్థిక లబ్ధి చేకూర్చుకోవాలన్నారు. కోర్సులు కంప్లీట్ చేసిన అభ్యర్థులకు ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో భవానీ రవీందర్, జే.వీ.ఆర్, ఓసీ సీనియర్ పీవో కే.దేవదాస్, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణలను తొలగించాలి

మాట్లాడుతున్న ఎంపీవో రాజారావు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 30: చెరువు ఆక్రమణలను తొలగించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఏదులాపురం గ్రామంలో సోమవారం పంచాయితీ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఎంపీవో రాజారావు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. సమస్యలపై గ్రామస్తుల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామంలోని ప్రధాన చెరువు ఆక్రమణలను తొలగించాలని వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆక్రమణల కారణంగా ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్, తాళ్లేసేతండా, పెద్దతండా, చిన్నతండా వాసులకు మంచినీటి ఎద్దడి ఏర్పడుతున్నదని ఎంపీవో దృష్టికి తెచ్చారు. ఆక్రమణలను తొలగించి, హద్దులు నిర్ణయించాలని కోరారు. దీనికి ఎంపీవో రాజారావు స్పందిస్తూ.. సమస్యను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, డిసెంబర్ 30 : బీసీ సంక్షేమవాఖ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, విశ్వవిద్యాలయాల్లో ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలో 2017-18 నుంచి 2023-24 విద్యా సంవత్సరాల వరకు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించి దరఖాస్తు ఫారాలను జనవరి 20వ తేదీలోపు జిల్లా బీసీ సంక్షేమాధికారి కార్యాలయంలో అందించాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా అప్లికేషన్ల నో ఫీజు అని ఈ పాస్ వెబ్‌సైట్‌లో చూపిస్తుందని కళాశాలల యాజమాన్యం వారు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో, పీఎంయూ సెంటర్‌లో సంప్రదించి ఫీ స్ట్రక్చర్‌ను ఈ పాస్ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. అప్‌డేట్ చేయని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

ఓటర్ల జాబితా విడుదల

మామిళ్లగూడెం, డిసెంబర్ 30 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓట్లర్ల తుది జాబితాను విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అర్హత గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని దరఖాస్తులను పరిశీలించిన తర్వాత అర్హత గల ఉపాధ్యాయ ఓటర్లకు ఓటుహక్కు కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 24 పోలింగ్ కేంద్రాల పరిధిలో పురుషులు-2300, స్త్రీలు-1655 మొత్తంగా 3,955 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రకటించిన తుది జాబితా వివరాలను అన్ని మండలాల తహసీల్దార్ల కార్యాలయాలు, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాలతోపాటు ఆర్‌డీవో కార్యాలయాల్లో ఉంచామని వివరించారు.

నేడు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

రఘునాథపాలెం, డిసెంబర్ 30 : డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు ప్రధాన రోడ్లపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు న్యూఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

వేర్వేరు చోట్ల రెండు ప్రమాదాలు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 30: సత్తుపల్లి పట్టణ శివారులో సోమవారం రెండు చోట్ల వేర్వేరుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. సింగరేణి వై జంక్షన్ వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి. అదేవిధంగా వైజాగ్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు పాతసెంటర్‌లోని చిన్నవంతెన ఫ్లైఓవర్ వద్దకు రాగానే అతి వేగంగా వస్తూ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి.

తొలితరం ఉద్యమకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

మధిర, డిసెంబర్ 30: 1969 తొలితరం ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని నాటి ఉద్యమకారులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం మధిరలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తొలితరం తెలంగాణ ఉద్యమకారులు మమ్మల్ని గుర్తించండి- ఆదుకోండి అంటూ తహసీల్దార్ కార్యాలయంలోని ప్రజావాణీలో నయాబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంతి తహసీల్దార్ ఎం.డీ.ఖాసీం, రమావత్ బాబురావు, బాహాటం సుబ్బరాజు, ఎలగందుల రాధాకృష్ణ, అవధానుల భాస్కర్, వెల్లంకి రాజేంద్రప్రసాద్, దోసపాటి వెంకట నాగసోమేశ్వరరావు, కుందా వెంకటనారాయణ, పీ.వీ.రెడి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కొణిజర్ల, డిసెంబర్ 30: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందించారు. ధర్మసోతు సౌందర్య, ధర్మసోతు కోటేష్, గుగులోతు కళావతి, మాలోతు ఝాన్సీ, ఓర్సు రాములు, దండుగుల రమేష్, దండుగుల వెంకన్న, గండికోట రవి, గండికోట సైదమ్మ పాల్గొన్నారు.

సాయం చేయడంలోనే సంతృప్తి

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 30: సాటి మనిషికి సాయం చేయడంలో ఉండే సంతోషం ఉంటుందని అనువంశిక వైద్యురాలు కొనకళ్ల సుధ తెలిపారు. సోమవారం సుధా చారి టబుల్ ట్రస్టు ద్వారా వృద్ధ వితంతువులకు ఆమె చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబాలకు, సమాజానికి తమవంతు సేవ చేసిన వృద్ధుల కళ్లలో ఆనందం చూసేలా వాళ్లకు సేవ చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలన్నారు. ప్రతి